# పగ దేవునిదే

## Revenge Belongs to God

**పాఠ్యోద్దేశము :** ప్రేమలో నడుచుట ద్వారా ఒక క్రైస్తవుడు చెడును జయించి పాపితో గల తన సంబంధములో సమాధానాన్ని ఎలా వెదుకునో తెలియజేయుట.

**లేఖనము :** రోమా 12:17-21; 13:8-10; మత్తయి 5:38-48.

**పదనిర్వచనములు :** పగ తీర్చుకొనుట (గ్రీకు-ఎక్‌డికెసిస్). రోమా 12:19లో ఒక దానిలో నుండి బయటకు వచ్చుట, అంటే న్యాయము లేకుండా ముందుకు వెళ్లుట.

### పాఠము

*నా ప్రియ సహోదరులారా, మీరీ సంగతి ఎరుగుదురు గనుక ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడు వాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెను. ఎందుకనగా నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు. యాకోబు 1:19, 20.*

*ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి-పగతీర్చుట నా పని, నేను ప్రతిఫలమునిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది. రోమా 12:9.*

కోపము మరియు ఉగ్రత అనే ఈ రెండు పదాలు పైనున్న లేఖనాలలో “ఓర్గే” అనే గ్రీకు పదము నుండి వచ్చాయి. పగ తీర్చుకొనుటకు ఒక ప్రణాళికతో కూడిన కోపములో నిలిచి యుండుటను ఓర్గే సూచిస్తుంది. లేఖనాలలో విరుద్ధమైన మాటల కోసం ఎవరైనా చూస్తున్నట్లయితే, క్రింద ఉన్నది ఒక నిజమైన అసత్యభావంగా కన్పిస్తుంది: క్రైస్తవులు క్రీస్తు యేసు సారుప్యములోనికి మారవలసినవారైయున్నారు (రోమా 8:29). యేసు దేవుని స్వభావము యొక్క ఖచ్చితమైన సారుప్యముగలవాడు (హెబ్రీ. 1:3). కోపము అనేది ఒక వ్యక్తి యొక్క ఉద్రేకమైయున్నది. మానవాళికున్న మంచి మానసిక ఆరోగ్యానికి కోపము అనేది గొప్ప శత్రువులలో ఒకటని కూడా తెలియుచున్నది. కోపమనే ఉద్రేకాన్ని కలిగిన వ్యక్తి హత్యగావించుటకు ఎలా సమర్థుడో యేసు చూపించాడు (మత్తయి 5:21, 22). ముగింపు ఏమిటంటే దేవునికి కోపము (ఓర్గే) అనే లక్షణమొకటి ఉన్నది. క్రైస్తవులు దేవుని స్వభావాన్ని వృద్ధిపరచుకోవలసినవారై యున్నారు, కాని క్రైస్తవుల కోపము దేవుని నీతిని నెరవేర్చదని యాకోబు చెప్పాడు.

ప్రశ్న ఏమిటంటే, మనకు అసత్యభావమైన మాట ఉందా? లేదా విరుద్ధమైన మాట ఉందా? మొదటిగా, మానవాళికి కోపము అనారోగ్యకర ఉద్రేకమైనప్పటికిని, అది పూర్తిగా దేవునికి ఆరోగ్యకరమైనదనే దానిలో విరుద్ధములేదని వాస్తవాన్ని మనం స్వీకరించాలి. అయిననూ, ఇది ఎందుకు నిజమో అర్థం చేసుకోడానికి మన లేఖనాన్ని పరిశీలనచేద్దాం.

మన జవాబులో ఒక భాగము యాకోబు మాటలో కనుగొనబడుతుంది, “నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు”. ఇతర వాక్యభాగాలలోను అలాగే ఈ వాక్యంలోను ఉన్న నీతి అనే పదం “డైకాసునే” అనే గ్రీకు పదము నుండి తర్జుమా చేయబడింది. ఇది “న్యాయము” అని భాషాంతరము చేయబడగలదు, ఇది వాడబడిన అనేక లేఖనాలను అర్థం చేసుకోవడానికి న్యాయమని అలాగే నీతి అనియు కూడా తప్పక తలంచబడాలి. కాబట్టి, దేవుడు దానిని ఉంచిన విధానంలో మానవుని కోపము న్యాయముగా పని చేయదని మనం చెప్పగలము. ఇది క్రొత్త ఆలోచనా మార్గాన్ని తెరుస్తుంది.

మన కోపము రేగిన పరిస్థితిలో మన మెదుర్కొనిన చివరి సందర్భాన్ని మనం పరిగణిద్దాం. ఎవరో మనకు అన్యాయము చేసారు. అది నిజమే కావచ్చు, లేదా అది ఊహించబడిన అన్యాయమైనా కావచ్చు. ఊహించబడిన అన్యాయమైనా కావచ్చు. ఊహించబడిన అన్యాయము కూడా నిజమైన అన్యాయమునకున్న ప్రభావాన్నే కలిగియుంటుంది. ఏ పరిస్థితిలోనైనా, మన కోపము రేగుతుంది, మరియు మనం న్యాయాన్ని కోరతాం. మనం పిచ్చిపట్టిన న్యాయాధిపతిగా మారతాము. మనం పగ తీర్చుకోవడానికి సిద్ధంగా ఉంటిమి. న్యాయసభలో, న్యాయాధిపతి యొక్క వ్యక్తిగత విషయంలో అతడు తీర్పు చెప్పడానికి అనుమతించబడడు.

“మీకు మీరు పగతీర్చుకొనవద్దు” అని దేవుడు చెప్పడానికి మనం అనేక కారణాలను చూస్తాము. మొట్ట మొటదిగా, నిజమైన అన్యాయము మరియు ఊహించబడిన అన్యాయము మధ్య స్పష్టంగా మనమెల్లప్పుడూ వేరు చేయలేము. రెండవదిగా, మన కోపము యొక్క చిరాకులో సరియైన తీర్పును మనం చేయలేము. మూడవదిగా, మనం గనుక మొదటి మెట్టు మరియు రెండవ మెట్టులలో నీతిగలవారమైతే మరి శిక్ష విధించేది ఎవరు?

ఉదాహరణకు మనకు జరిగిన అన్యాయాన్ని లెక్కగట్టి మనకు హానితలపెట్టిన వ్యక్తికి కూడా అదే విధమైన అన్యాయాన్ని మనం చేయడానికి నిర్ణయించుకుంటాము. మోషేకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రము నుండి యేసు చెప్పిన మాటను వినుము, “కంటికి కన్ను, పంటికి పల్లు అని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా. నేను మీతో చెప్పున దేమనగా దుష్టుని ఎదిరింపక, నిన్ను కుడి చెంపమీద కొట్టువాని వైపునకు ఎడమ చెంప కూడ త్రిప్పుము” (మత్తయి 5:38,39).

దుష్టుడైన వ్యక్తి మనకు చేసిన దానిని ఖచ్చితంగా మనం తిరిగి చేయకుండా మనల్ని ఆపాలని యేసు ఎందుకు కోరుచున్నాడు? ఆయన చెడును కాపాడాలని ప్రయత్నిస్తున్నాడా? లేదా బహుశ మనల్ని బలహీనుల్ని చేయాలని కోరుచున్నాడా? ఏదీ కాదు; మనం సమానమైన న్యాయాన్ని ఇవ్వలేమని యేసుకు తెలుసు. మన యొక్క ఒక కంటిలో పొడిచిన వ్యక్తి యొక్క రెండు కళ్లను మనం పొడవటానికి బహుశా మన కోపంలో ప్రయత్నిస్తామని ఆయనకు తెలుసు.

అయిననూ, మనం "మరొక చెంపను" త్రిప్పటానికి వేరే కారణమొకటి ఉన్నది. మరొక చెంప త్రిప్పడం అంటే మనం దుష్టుడైన వ్యక్తితో కలహించము.

ఒకవేళ మనం పగ తీర్చుకోవడంలో సఫలం చెందేవారమైనప్పటికినీ, ఇది ఒక జ్ఞానయుక్తమైన తీర్మానము. ఎందుకంటే వాదములు ఇంకా ఉనికిలోనే ఉంటాయి. పగ తీర్చుకోవడంలో శత్రువు యొక్క కోపం మన పట్ల రేగి ప్రేరేపితమగు పరిస్థితిని మనం సృష్టిస్తాము. అతనికి లేదా ఆమెకి మనతో ఒక సమస్య ఉంటుంది. అదే మన మనస్సులలో ఒక వాదముగా మారుతుంది. లేదా బహుశా, మన పగ తీర్చుకోవడానికి వాడే పద్ధతిని బట్టి మన శత్రువు యొక్క ఆత్మను విరుగగొడతాము. మనం సృష్టించిన ఈ సాధ్యమగు పరిస్థితులలో దేనిచేతనైనా మనం సంతృప్తిచెందుతామా? బహుశా చెందకపోవచ్చు; ఈ సందర్భంలో శత్రువు గెలుస్తాడు ఎందుకంటే అతని క్రొత్త హోదా మనపై శక్తిని కలిగియుంటుంది. ఇది మన జీవితాలలో తరువాతి సవాలును ఎదుర్కొనడానికి అవసరమయ్యే శక్తియైన మన గుణము నుండి శక్తిని తీసివేస్తుంది. మన కోపము దేవుని నీతిని నెవవేర్చదని యాకోబు చెప్పడం సరియైనదే. సాధారణంగా సమస్య అక్కడ బయటలేదు, అది మనలోనే ఉన్నది. మనకోపంతో చక్కగా చేయగలిగేది ఏమిటంటే మన శత్రువును ప్రేమించుటను బట్టి కోపములో నుండి బయటపడటమే (మత్తయి 5:43, 44).

మంచిది, మన స్వంత పగను ఒక నీతివంతమైన మార్గములో తీర్చుకోలేమని ఒప్పుకున్నాము; అయిననూ, ఒక చెడ్డ వ్యక్తి తన చెడుతో ఎదగడాన్ని మనలో కూర్చుని చూస్తూ ఉన్నవారు ఎవరూ సంతోషింపరు, సంతోషిస్తామా? ఒక్కసారి ఇలా ఆలోచిస్తే మనలో చాలామందికి కోపం వస్తుంది.

చెడును జరిగించే వ్యక్తిపై ఉగ్రత కలుగునట్లు దేవుని చేత భూమిని గూర్చిన న్యాయము నియమించబడిందా? అవును, ఇది మనకు తెలుసు కాని అట్టివారిని న్యాయము పట్టుకోకపోతే; వాదము ఇంకా అలానే ఉంటుంది, చెడును జరిగించేవారు శిక్షింపబడకూడదా? జవాబు అవును, వారు శిక్షింపబడాలి, కాని మన తండ్రి మనతో ఇలా అంటున్నాడు, "పగతీర్చుట నా పని, నేను ప్రతిఫలమునిత్తును" (రోమా 12:19).

న్యాయము గెలవాలనే మానవాళితో దేవుడు ఏకీభవిస్తున్నాడు. అయిననూ, గెలవడానికి దేవుడు నీతివంతమైన తీర్పును కోరుచున్నాడు. దేవుడు ఉగ్రుడైయుండి అదే సమయంలో న్యాయవంతునిగా ఉండగలడు. మనం అలా కాదు. ఇందువలననే దేవుడు తన ఉగ్రతకు మనం చోటివ్వాలని కోరుతున్నాడు. తన శిక్షను యేసు మోస్తున్నాడని మారుమనస్సు పొంది ఆయనను స్వీకరించకపోతే చెడును జరిగించే వ్యక్తి శిక్షింపబడతాడు.

మానవుడు దేవుని ఉగ్రతకు చోటివ్వాలని ఆయన కోరడానికి మరొక కారణమే మిటంటే భూమి మీద సమాధానము గెలవాలి అని ఆయన కోరడమే. చెడు జయించ బడినప్పుడు మాత్రమే సమాధానము సాధ్యమగుతుంది. "పగ"తో చెడును మనం తొలగించలేము గనుగ మనం మంచితో చెడును తప్పక జయించాలి.

మన గత పాఠములో, క్రీస్తు శరీరములో ప్రేమ అనేది ప్రసరించే వ్యవస్థగా ఎలా ఉన్నదో మనం నేర్చుకున్నాము. క్రైస్తవులు క్రీస్తునందు సహోదర ప్రేమను ఆనందిస్తారు. మనం ఆత్మీయంగా ఎదుగుచున్న కొలది, మనం అగాపే (ప్రేమ)ను అభివృద్ధిపరచుకుంటాము. ఈ రకమైన ప్రేమ మన శత్రువును ప్రేమించగలుగుతుంది. దేవుడు ప్రేమాస్వరూపి. ఇది క్రైస్తవులు తమ నవీన "స్వభావము"లో ఒక భాగంగా వృద్ధిపరచుకొనే ఆరోగ్యకరమైన వైఖరి. ప్రేమ ప్రేమించుటను బట్టి వృద్ధిచెందుతుంది. ప్రేమ దేవుని నీతిని నెరవేరుస్తుంది.

ప్రేమ అనేది దేవుడు మోషేకిచ్చిన ధర్మశాస్త్రమును కూడా నెరవేరుస్తుంది (రోమా 13:8-10). రోమా ఎనిమిదవ అధ్యాయము యొక్క మన అభ్యాసము నుండి మనం ఏమి నేర్చుకున్నామంటే, ఆత్మననుసరించి నడుచుకొనువారు ధర్మశాస్త్రపు విధులను గైకొంటారని నేర్చుకున్నాము. మనం ఆత్మను అనుసరించినప్పుడు, మనం జీవనియ మమును కనుగొంటాము. జీవ నియయము మన హృదయాలపై మరియు మనస్సులపై వ్రాయబడుచున్న కొలది, మనం అగాపే(ప్రేమ)తో ప్రేమించడం ప్రారంభిస్తాము. మన క్రొత్త స్వభావము ఏమాత్రము చెడుకు ప్రతిగా చెడు చేయదు ఎందుకంటే మన క్రొత్త స్వభావము దేవుడ్ని మెప్పించాలని కోరుకుంటుంది. సమాధానకరమైన మార్గంలో సమస్తమును చేయడం ఎలాగో దేవునికి తెలుసని మనం ఆయన్ని నమ్ముతాము.

మనుష్యులందరూ దేవుని కుమారులైయుండుటకు సృష్టించబడ్డారని మనకు తెలుసు, అందుచేత మన ద్వారా వారు మారుమనస్సు పొందాలని ఆయన ప్రయత్ని స్తున్నాడు. మనుష్యులందరి దృష్టిలో సరియైన దానిని మనం గౌరవిస్తాము, ఒక వేళ సాధ్యమైతే ఆ దృష్టి మనమీద ఆధారపడినందున మనం దేవునితో సమాధానము కలిగియున్నాము. గనుక మనము మనుష్యులందరితో సమాధానమును కలిగి యున్నాము (రోమా 12:17-21).

"అగాపే" ను నేర్చుకున్న ఒక క్రైస్తవుడు తన శత్రువు ఆకలిగొనినప్పుడు ఆహారమిచ్చుటను బట్టి మరియు తన శత్రువు దప్పిగొనినప్పుడు నీరు ఇవ్వడాన్ని బట్టి తన శత్రువు యొక్క తలపై మండుచున్న నిప్పులను కుప్పగా పోయడం జరుగు తుంది. క్రీస్తునందున్న ఆశీర్వాదములు మనం దేవునికి ఈ విధమైన కుమారునిగా ఉండునట్లు అనుమతించును. యేసు చెప్పాడు, "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు" (మత్తయి 5:48).

మనమిప్పుడు ప్రేమించి ఉగ్రతను దేవునికి వదిలివేస్తాము. ఈ లోకంలో చెడును జయించి సమాధానమును కనుగొనటానికి ఇది మాత్రమే మార్గము. అయినప్పటికినీ, కొంతమంది మనతో సమాధానముగా నుండరు; అయిననూ, మనం దేవుని సూచనలను అనుసరించడానికి

కొనసాగుతాము. మనం ప్రేమలో నడుస్తూ అదే సమయంలో దేవుడు మోషేకిచ్చిన ధర్మశాస్త్రపు విధులను గైకొంటూ దేవుని నీతిని మనం సంపాదించుకుంటాము.

అవును, మనలో కోపమనే ఉద్రేకము ఉందని గుర్తించాము; అయిననూ, మనం పాపపు కార్యమును చేయునట్లు అది మనల్ని నడిపించకుండా ఉండాలని ఆశిస్తాము. ఎక్కువ కాలము మన జీవితాలపై కోపము అధిగమించునట్లు మనం ఒప్పుకోము; ప్రతిఫలముగా, మనల్ని అపవాది ఉపయోగించడానికి అవకాశము ఉండదు.

> *కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించు వరకు మీ కోపము నిలిచి యుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి;.* ఎఫెసీ. 4:26, 27.

## చర్చ కోసం ప్రశ్నలు

1. మన పాఠంలో స్పష్టంగా కనబడే విరుద్ధమైన జత ఏమిటి?
2. దేవుని ఉగ్రతకు సంబంధించి వ్యతిరేకత ఎందుకని లేదు?
3. మన కొరకైన పగను తీర్చుకొనునట్లు మానవాళికి దేవుడు ఎందుకవసరమో కారణాలను పేర్కొనుము.
4. “నీతికి” మరొక పదము ఏమిటి?
5. దేవుని నీతిని నెరవేర్చునిది ఏమిటి?
6. మనం గనుక ధర్మశాస్త్రము క్రింద ఉన్నట్లయితే మన కోసం మోషే ధర్మశాస్త్రపు విధులను నెరవేర్చు యేసు విధానం చక్కగా ఎందుకు పనిచేస్తుంది?
7. చెడ్డ ప్రజలు తప్పక శిక్షించబడాలనే మనతో దేవుడు ఏకీభవిస్తాడా?
8. చెడ్డ క్రియను చేయుటను బట్టి శిక్షింపబడటము నుండి ఒక వ్యక్తి తప్పించుకొను ఏకైక మార్గము ఏమిటి?
9. మనకు అన్యాయము చేసిన వ్యక్తి శిక్షించబడితే మనకు లాభమా?
10. మన దైనందిన జీవితాలలో దేవుని నీతిని మనం ఎలా నెరవేర్చగలము?
11. దేవుడు మోషేకిచ్చిన ధర్మశాస్త్రమును మనం ఎలా నెరవేర్చగలము?
12. ఈ లోకంలో సమాధానమును కలిగియుండుటకు చక్కటి మార్గము ఏమిటి?